క్లుప్తంగా

రేపు చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్ (గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య రానున్నారు. సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పక్కులు సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం(శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు(వార్ట్స్), కాళ్లు పగులట, పులిపిర్లు, పేను కోరుకుట, జుట్టు వ్రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ మచ్చలు, కుష్టు తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. వివరాలకు 9963170177, 08568286189 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె : పట్టణంలోని పులివెందుల రోడ్డులో ఉన్న కొత్త కందుల కాంప్లెక్స్, బీజీఎస్ ఎలక్ట్రానిక్స్, రాయచోటి బైపాస్, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎస్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపం, ఫైర్ స్టేషన్, ఏపీ గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ జేఈ ఎస్.చంద్రశేఖర్ వెల్లడించారు. రోడ్ల విస్తరణ అభివృద్ధిలో భాగంగా మరమ్మత్తుల నేపథ్యంలో గురువారం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



ఫర్జానాను అభినందిస్తున్న హెచ్ఎం, డైరెక్టర్

సింహాద్రిపురం : సింహాద్రిపురం శ్రీవివేకానంద హైస్కూలుకు చెందిన కె.ఫర్జాన జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైంది. ఈ విషయాన్ని హెచ్ఎం ఖాదర్‌వల్లి బుధవారం తెలిపారు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిసెంబర్‌లో భువనేశ్వర్‌లో జరిగే పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందన్నారు. ఇటీవల కర్నూలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కె.ఫర్జాన ప్రతిభ కనబరిచిందన్నారు. విద్యార్థినికి పాఠశాల డైరెక్టర్ జాఫర్, పీడీ త్రిలోకనాథరెడ్డి అభినందనలు తెలిపారు.

ఖోఖో జట్టుకు డీఏవీ స్కూల్ విద్యార్థి

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని డీఏవీ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న జె నాగప్రసాద్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గుప్తా బుధవారం తెలిపారు. ఈ నెల 16,17,18వ తేదీల్లో తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో నాగప్రసాద్ పాల్గొని ప్రతిభ కనపరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడన్నారు. విద్యార్థికి, వ్యాయమ ఉపాధ్యాయుడు నరేష్‌కు ఆర్టీపీపీ సీఈ నాగరాజు, ఎస్ఈ శ్రీధర్ అభినందనలు తెలిపారు.

ముగిసిన భద్రతా వారోత్సవాలు

ఎర్రగుంట్ల : జువారి సిమెంట్ లిమిటెడ్‌లో ఈ నెల 19 నుంచి జరుగుతున్న భద్రతా వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా గనుల అధికారులు గనిలోని భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు ప్లాంట్ అధికారులు, కార్మికులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనుల పండువగా శోభా యాత్ర

కమలాపురం : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు నిర్వహించిన శోభాయాత్ర కనుల పండువగా సాగింది. పట్టణంతో పాటు ఇతర గ్రామాలకు చెందిన రామ సేవకుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శివాలయం నుంచి రైల్వే గేటు సమీపంలోని రామాలయం వరకు శోభా యాత్ర జరిగింది. అనంతరం అక్షింతలను రామాలయంలో ఉంచారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కిట్లను అందిస్తున్న ఎం హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల : ప్రజా సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెండోవార్డు సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఊహించని విధంగా అభివృద్ధి చేసి చూపారని అన్నారు. అందుకే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీనే గెలిపించాలని కోరారు. వైస్ చైర్మన్ చంద్రకళ, కౌన్సిలర్లు భాస్కర్, మహమ్మద్ ఆలీ, కో-ఆప్షన్ సభ్యులు డి సూర్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు వర్రా డెవిడ్, దండే రవిప్రకాశ్, కర్ణ, రఘురాముడులతో పాటు కమిషనర్ పి జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, మధుకుమార్, మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సేవ.. ప్రభుత్వ బాధ్యత

'ఏపీకి జగనే ఎందుకు కావాలి'లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కమలాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : ప్రజా సేవ.. ప్రభుత్వ బాధ్యత అని, చిత్త శుద్ధితో ప్రజా సేవకే అంకితమైన జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం చిన్నచెప్పలి సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి? కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగా సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం పరిధిలో రూ. 25 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. రూ. 4కోట్ల నిధులతో అభివృద్ధి ప నులు చేసినట్లు చెప్పారు. చంద్రబాబు వేల హామీలిచ్చి పాలన గాలికొదిలేశారన్నారు. జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే ప్రభుత్వ పథకాలు వచ్చేవన్నారు. ప్రజా సేవే ప్రభుత్వ బాధ్యత అని నమ్మిన జగనన్నను మరో సారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రాజుపాళెం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్సీ పుల్లారెడ్డి, ఎంపీటీసీ జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీపీ గండి భాస్కర్, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్‌లు బుజ్జన్న, రాజారెడ్డి, స్థానిక నేతలు పుల్లారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని అలిదెన గ్రామంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నుంచి ఎత్తి పోతల పథకంద్వారా అలిదెన చెరువుకు నీటిని తరలించనున్నట్లు చెప్పారు. అనంతరం సంక్షేమపథకాల బోర్డును ఆవిష్కరించారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వాసుదేవరెడ్డి, గోనుమాకులపల్లె సహకార సంఘం సీఈఓ దేశాయ్ రెడ్డి, రైతు సంఘం నాయకుడు భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉత్తమారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

చెన్నూరు మండలంలో..

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించి ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు, యువ నాయకులు నరేన్ రామాంజనేయులురెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని బలిసింగాయపల్లిలో ఆయన జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం సచివాలయం లో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల సూచిక బోర్డులను గ్రామపంచాయతీ సర్పంచ్ పి. ఈశ్వరమ్మ తో కలిసి ప్రారంభించారు, ఎంపీటీసీ రఘురాంరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మహిళ నాయకురాలు భాగ్యమ్మ, లేవాకు ఈశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, పార్టీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు, నిరంజన్ రెడ్డి, , సొసైటీ అధ్యక్షులు, సాదిక్ అలీ, వారిష్, హ్రత్, సాదు కిషోర్, హరి,చంద్ర పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ఆదర్శం

వల్లూరు : సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శవంతంగా నిలుస్తోందని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తప్పెట్ల గ్రామ సచివాలయం ఆవరణలో బుధవారం జరిగిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికీ పార్టీలతో గానీ, వర్గాలతో గానీ సంబంధం లేకుండా పారదర్శకంగా అందిస్తూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మనసున్న మారాజుగా, ప్రజల మనిషిగా నిలిచారని అన్నారు. టీడీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, కరువు కవల పిల్లలని, చంద్రబాబు సీఎంగా వున్న పద్నాలుగున్నర సంవత్సరాల్లో 13 ఏళ్లు కరువు విలయ తాండవం చేయగా ఒకటిన్నర సంవత్సరం వరదలతో నష్టాలు సంభవించాయన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జెడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామ చంద్రారెడ్డి, పార్టీ నేతలు రఘునాథరెడ్డి, శంకర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, బాల మైసూరారెడ్డి, రాజారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుబ్బిరెడ్డి, వీరారెడ్డి, శంకర్, ముకుందారెడ్డి, ఎంపీడీవో జయశ్రీ, ఈవోపీఆర్‌డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ఆయన మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డిలు అన్నారు. గంగనపల్లె గ్రామ సచివాలయంలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు.మా నమ్మకం నువ్వే జగనన్న జెండాను ఎగవేశారు.కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, మాజీ పాలతల చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి,సర్పంచ్ సురేఖ, పార్టీనాయకులు రామచంద్రారెడ్డి,ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పులివెందుల రూరల్ : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ పాలన సాగిస్తోందని.. అర్హులందరికీ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక చెన్నారెడ్డి కాలనీ, పార్నపల్లె రోడ్డులోని శ్రీరామ టెంపుల్ సచివాలయ పరిధిలలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ టెంపుల్ సమీపంలోని వాటర్ ప్లాంటు వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, జేసీఎస్ ఇన్‌చార్జిలు చంద్రమౌళి, పార్నపల్లె కిశోర్, కౌన్సిలర్లు లక్ష్మీప్రసన్న, కోడిరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు రసూల్, వీరారెడ్డి, పద్మనాభరెడ్డి, మస్తాన్, నరసారెడ్డి, డేనియల్‌బాబు, డేని, సంపత్, నాగరాజు, సోపాల వీరా, బ్యాటరీ ప్రసాద్, కో.ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

వేముల : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డి, పీసీబీ రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గొల్లలగూడూరు సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నాలుగున్నరేళ్ల కాలంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ జెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ రాఘవరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, సొసైటీ అధ్యక్షులు పి.గంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వరరెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఇసీ మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేట : ప్రతి కుటుంబానికి మేలు చేసిన వ్యక్తి కనుకనే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కుప్పం గ్రామ సచివాలయం వద్ద ఏపీకి మళ్లీ జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి,సర్పంచు గంగయ్య,ఎంపీటీసీ సభ్యురాలు సొషాద్,ఎంపీడీవో శివారెడ్డి, ఈవోపీఆర్‌డి గంగులయ్య,కృష్ణారెడ్డి,దేవ,తిరుపతయ్య,శివారెడ్డి పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2024లో తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని లింగాల ఎంపీపీ రమాదేవి పేర్కొన్నారు. బుధవారం బోనాల సచివాలయ ఆవరణంలో మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అలవలపాటి రమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి. శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. అనంతరం సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్ధి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. బోనాల, అంకేవానిపల్లె, తాతిరెడ్డిపల్లె, కర్ణపాపాయపల్లె సర్పంచ్‌లు బాబు, హరినాథ్, మల్లికేశ్వరరెడ్డి, నాగేశులరెడ్డి, ఉప మండలాధ్యక్షురాలు కళ్యాణి, బోనాల వాటర్ షెడ్ చైర్మన్ శివ స్వరూప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, గోపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్ణా రమేష్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బలపనూరులో..

సింహాద్రిపురం : మండల పరిధిలోని బలపనూరు సచివాలయ పరిధిలో బుధవారం జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వెలుగోటి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంక్షేమ పథకాల బోర్డును వారు ఆవిష్కరించారు. నాయకులు వెంకటరామిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఖలీల్ పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంతకొవ్వూరు, గంగనపల్లె, పోతలపల్లె, ఎస్.చెర్లోపల్లె, బలిజపల్లె గ్రామాలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి సంతకొవ్వూరు బస్టాప్ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు.డైరెక్టర్ రవీంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రజినికాంత్‌రెడ్డి, మండల రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, బాలగంగిరెడ్డి, గంగిరెడ్డి, గంగరాజు, నాగభూషణంరెడ్డి, ఎంపీటీసీ ఓబులేసు, సర్పంచ్ ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని.. ప్రస్తుతం అందుతున్న సుపరిపాలనే అందుకు నిదర్శనమని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బక్కన్నగారిపల్లెలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏపీ హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మునీర్, సరపంచ్‌లు పద్మనాభరెడ్డి, మల్లయ్య, మాజీ సర్పంచ్ నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి

జమ్మలమడుగు : సంక్షేమ పరిపాలన ఎలా ఉంటుందో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ప్రత్యక్షంగా చూపించారని మున్సిపల్‌చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎత్తపువారి కాలనీలో ఉన్న 13,14వ వార్డు పరిధి సచివాలయంలో జగనన్నే సీఎం ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం అభివద్ధి చెందాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైస్ చైర్మన్ సింగరయ్య, బడిగించల చంద్రమౌళి,వేణు పాల్గొన్నారు.



పులివెందుల: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి



చక్రాయపేట: కుప్పం సచివాలయం వద్ద సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్ కొండారెడ్డి



వేముల: గొల్లలగూడూరులో జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ, తదితరులు



జమ్మలమడుగు: సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ



వేంపల్లె: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, ఏపీఐఐసీ డైరెక్టర్, ఎంపీపీ తదితరులు

పేద ప్రజల ఆనందమే జగనన్న లక్ష్యం



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

పెద్దముడియం : పేద ప్రజల ఆనందమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని జంగాలపల్లె గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం, రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జంగాలపల్లె సచివాలయం పరిధిలో సంక్షేమం, అభివృద్ధి కోసం దాదాపు రూ.30 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. గ్రామ కూడలిలో నాయకులతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి,శ్రీనువాసులరెడ్డి,వంగల వీరారెడ్డి, సి.సుధాకర్ రెడ్డి, సి.రమణారెడ్డి,ఉమా మహేశ్వరరెడ్డి,చెంచురెడ్డి, గ్యాస్ శివారెడ్డి, శివరామిరెడ్డి, మండల స్థాయి అధికారులు,సచివాలయ ఉద్యోగులు,వంలటీర్లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కొండాపురం : మండల పరిధిలోని లావనూరు గ్రామంలో కోదండరామాలయం నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం కొండాపురం లోని నూతన హైవే ప్రక్కన నరేష్ టీ స్టాల్ వద్ద టీ తాగుతూ సామాన్య ప్రజలతో ఆయన మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు పునరావాస కేంద్రంలో ఇళ్ల నిర్మాణాలు చేసే చోట అధికారులు గ్రావెల్ లనీయలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అడ్డుకోకూడదని ఆయన ఆదేశించారు. మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి ,శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల పనితీరు భేష్



చిన్నారులతో మాట్లాడుతున్న ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్

చెన్నూరు : అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలా పనితీరు చాలా బాగుందని ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఒకటో వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు, పిల్లలకు అందిస్తున్న ఆహారం గురించి అంగన్వాడి టీచర్లను, ఆయాలను అడిగి తెలుసుకున్నారు, వారు పిల్లలకు అందిస్తున్న టువంటి పౌష్టికాహారాన్ని గురించి, ఇక్కడి సమస్యల గురించి ఎంపీపీకి తెలియజేశారు. ఆయన స్పందిస్తూ సమస్యలను ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు.

ఘనంగా అయ్యప్పస్వామి మండల పూజ



భక్తులకు భోజనం వడ్డిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డిలు



అయ్యప్పస్వామికి పూజలు నిర్వహిస్తున్న గురుస్వాములు

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని ఎర్రబల్లె పంచాయతీ కొత్తపల్లె గ్రామంలో బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మండల పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ఉదయం నుంచే అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా వందలాది మంది భక్తులు పూజలో పాల్గొన్నారు.

రూ.50వేలు పలికిన లడ్డూ

గ్రామంలో అయ్యప్పస్వామి మండల పూజ సందర్భంగా లడ్డూకు వేలంపాట నిర్వహించారు. కొండ్రెడ్డిపల్లె గ్రామానికి చెందిన మల్లికార్జునరెడ్డి రూ.50,116లకు లడ్డూను దక్కించుకున్నారు.

అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు

పులివెందుల రూరల్ : పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అయ్యప్ప, శివమాలలు ధరించిన భక్తులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు కడియాల లక్ష్మీనారాయణ బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు ఎంపీడీవోగా జయశ్రీ

వల్లూరు : వల్లూరు ఎంపీడీవోగాపీ జయశ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ -1లో ఎంపీడీవోగా ఎంపికైన ఆమెను మొదటి సారిగా వల్లూరు ఎంపీడీవోగా నియమించారు.

వంకలో పూడికతీత

కమలాపురం : మండలంలోని చిన్నచెప్పలిలో ఉన్న గాడిదల వంకలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సొంత నిధులతో పూడికతీత పనులు జరుగుతున్నాయి. పాలగిరి వంక నుంచి గాడిదల వంక ద్వారా కట్టుకొమ్మ కాల్వకు వరద నీరు వచ్చేవి. 30 ఏళ్ల నుంచి ఆ వంకలో పూడిక తీయనందున వరద వచ్చిన సమయంలో నీరంతా ఇళ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.4 లక్షల సొంత నిధులతో గాడిదల వంకలో పూడికతీత పనులు చేపట్టారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తొలగిన ట్రాన్స్‌ఫార్మర్ కష్టాలు

కమలాపురం : పట్టణంలో నగర పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న ట్విన్ ట్రాన్స్‌ఫర్మర్ల సమస్య ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి చొరవతో తొలగింది.పెద్ద దర్గా వెనుక, రామ్‌నగర్‌కు వెళ్లే మలుపులో ఉన్న ట్విన్ ట్రాన్స్‌ఫార్మర్లతో చాలా ఇబ్బందిగా ఉండేది. వాహనాలు తగలడంతో మంటలు చెలరేగి విద్యుత్ ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణం ఈ ట్విన్ ట్రాన్స్‌ఫర్మర్లను షిఫ్ట్ చేయాలని ట్రాన్స్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాంట్రాక్టర్ ఆర్‌వీఎస్ఆర్, ట్రాన్స్‌కో ఏఈ చాంద్ బాషా ఆధ్వర్యంలో సిబ్బంది క్రేన్ సాయంతో ట్విన్ ట్రాన్స్‌ఫార్మర్లను మరో చోటికి తరలించారు. దీంతో ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తాం

కమలాపురం : తప్పులు లేని ఓటరు జాబితా తయారీలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఇస్తున్న ఫిర్యాదులను పరిష్కరిస్తామని కమలాపురం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరి రివిజన్ పై రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎన్సీ పుల్లారెడ్డి,సుధాకర్‌రెడ్డి, శంకర్ యాదవ్, అన్ని మండలాల తహసీల్దార్లు సరస్వతి, శంకరయ్య, ఉదయ భాస్కర్ రాజు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం

కమలాపురం : పట్టణంలోని కంచి వరదరాజ స్వామి ఆలయంలో శివ మాలధారణ భక్తులకు బుధవారం డీసీసీ బ్యాంక్ ఉద్యోగి రామాంజనేయులరెడ్డి దంపతులు అన్నదానం నిర్వహించారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అప్కాబ్ చైర్ పర్సన్ ఝాన్సీరాణి, ఎండీ శ్రీనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీరాణీ, అప్కాబ్ ఎండీ శ్రీనాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెల్లటూరు సొసైటీ పరిధిలో రూ.36 లక్షలతో నూతనంగా నిర్మించిన గొడౌన్‌ను ప్రారంభించారు. పెండ్లిమర్రిలో రూ.54.50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సొసైటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సహకార బ్యాంక్‌ల ద్వారా గ్రామీణ ప్రాంతా ల్లో ఉన్న రైతులకు వ్యవసాయ, గృహరుణాలతో పాటు విద్యార్థులు విదేశాల్లో చదువు కోసం విద్యారుణాలు కూడా ఇస్తామన్నారు జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ నాగమల్లారెడ్డి,ఎంపీటీసీ క్రిష్ణయ్య, స్థలదాత నాగమల్లారెడ్డి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కుడి కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలి

లింగాల : లింగాల కుడికాలువ డీప్‌కట్ కెనాల్‌లో నిర్వహిస్తున్న కట్‌అండ్ కవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ రమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కుడికాలువ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల క్రితం కురిసిన వర్షాలకు కుడికాలువ గట్టు తెగి కాలువలో పూడిక చేరిందని..దాన్ని తొలగించాలని ఎం పీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. ఈనెల 27వ తేదీన కుడికాలువకు నీరు విడుదల చేయనున్నారని..ఆలోపు పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.

శిక్షణతో పెరగనున్న ప్రజ్ఞాపాటవాలు

ఎర్రగుంట్ల : ఉపాధ్యాయుల్లో ప్రజ్ఞా పాటవాలను, విద్యార్థులలో భాషా నైపుణ్యాలను పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ రామాంజనేయరెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె మండలాలకు చెందిన తెలుగు, ఆంగ్ల ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహించారు. మండల విద్యాధికారి శివప్రసాద్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఎర్రగుంట్ల మండలం నుంచి 26 మంది, వీరపునాయినిపల్లి మండలం నుంచి 19 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.